# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

తేది : 23 -01-2026 సమయం : 6.45 గంటలు

## ముఖ్యాంశాలు

1. **ప్రపంచ పారిశ్రామిక రంగ మార్పులను తెలుసుకునేందుకు దావోస్ వేదిక ఉపయోగకరమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.**
2. **నైపుణ్యాభివృద్ధి, క్రీడలకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.**
3. **ఆంధ్రప్రదేశ్ లో అత్యంత పారదర్శకంగా నూతన పట్టా పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.**
4. **రైతు సేవా కేంద్రాల ద్వారా సమగ్ర సస్యరక్షణపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు వెల్లడించారు.**
5. **నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని పరాక్రమ్ దివస్ గా ఈరోజు జరుపుకుంటున్నాం**

-----------------------

ప్రపంచ పారిశ్రామిక రంగంలో వస్తున్న మార్పులు, పారిశ్రామికవేత్తల ఆలోచనలు తెలుసుకునేందుకు దావోస్ వేదిక ఉపయోగకరమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రితో టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ నిన్న

మర్యాదపూర్వకంగా సమావేశమైయ్యారు.  ఈ సందర్భంగా ముఖ్యమంత్రి .మూడు రోజుల పాటు నిర్వహించిన వేర్వేరు సమావేశాల ద్వారా గ్రీన్ ఎనర్జీ, సాంకేతికత, కృతిమ మేధా -ఏఐ, వ్యవసాయం, పర్యాటకం వంటి  రంగాల్లో రాష్ట్రం సాధిస్తున్న అభివృద్ధిని వివరించారు.

నాలుగు రోజుల దావోస్ పర్యటన ముగించుకుని నిన్న  సాయంత్రం ముఖ్యమంత్రి భారత్ బయల్దేరారు. ఈ  ఉదయం  హైదరాబాద్‌కు చేరుకుంటారు.  అనంతరం అమరావతి  రాష్ట్ర సచివాలయం చేరుకొని అక్కడ నిర్వహించే రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో పాల్గొంటారని అధికారులు తెలిపారు.

---------------------

నైపుణ్యాభివృద్ధి, క్రీడలకు  తెలంగాణ  ప్రభుత్వం  ప్రాధాన్యమిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.  దావోస్  ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో  నిర్వహించిన తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి తో  ఆర్థిక వేదిక మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జర్గెన్స్ తో  సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ‘తెలంగాణ రైజింగ్ 2047 విజన్’ లక్ష్యాలపై చర్చించారు.దావోస్ సదస్సులో జరిగే చర్చలు, తీసుకున్న నిర్ణయాల పురోగతిని సమీక్షించుకునేందుకు ప్రతి ఏడాది జులైలో హైదరాబాద్‌లో ఫాలో అప్ సమావేశం నిర్వహించాలని కోరారు తెలిపారు. హైదరాబాద్‌లో ప్రతిభావంతమైన మానవ వనరులున్నాయన్నారు. అత్యాధునిక సాంకేతిక కేంద్రాలు, యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా  క్రీడా విశ్వవిద్యాలయం  ద్వారా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం  చేపడుతోందని ముఖ్యమంత్రి వివరించారు.

---------------------

ఆంధ్రప్రదేశ్ లో  అత్యంత పారదర్శకంగా నూతన పట్టాదార్  పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని రెవిన్యూ శాఖ మంత్రి అనగాని అనగాని  సత్యప్రసాద్ తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర  సచివాలయంలో ఆయన  నిన్న పాత్రికేయులతో మాట్లాడుతూ,  ఆధునిక  సాంకేతికతో భూముల సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు.  పాసు పుస్తకంలో పొందుపరిచిన క్యూఆర్ కోడ్ ద్వారా భూముల వివరాలను సులభంగా  తెలుసుకోవచ్చని మంత్రి పేర్కొంటూ,

వాయిస్ 30 సెకన్లు

-----------------------

ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో 'ఏకాత్మ మానవ దర్శన్ పునఃస్మరణ' సదస్సు ఈ రోజు నుంచి జరగనుంది. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి, బిజెపి జాతీయ సంఘటన ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, పార్టీ సీనియర్ నాయకులు రామ్ మాధవ్ పాల్గొంటారని బిజెపి పార్టీ వర్గాలు తెలిపాయి. 1965లో జరిగిన జనసంఘ్ మహాసభలలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఏకాత్మ మానవ దర్శనాన్ని పార్టీ అధికారిక మార్గదర్శక సిద్ధాంతంగా విజయవాడలోనే ప్రకటించారు. ఆ సందర్భానికి 60 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలోఈ పునఃస్మరణ కార్యక్రమాన్ని బిజెపి నిర్వహిస్తోంది.

-----------------------

ఎడ్ల బల ప్రదర్శన వంటి సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో నిర్వహిస్తున్న జాతీయ ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమంలో మంత్రి నిన్న సాయంత్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలియజేస్తూ ...

వాయిస్ 29 సెకన్లు

-----------------------

ఆంధ్రప్రదేశ్ లో రైతు సేవా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, నారుమడి పెంపకం, సమగ్ర సస్యరక్షణపై గ్రామస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన నిర్ణయాల ద్వారా మిరపతో పాటు అన్ని పంటలకు కూడా మెరుగైన మద్దతు ధరలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం, ఉత్పాదకతలో దేశంలోనే రాష్ట్రం అగ్రస్థానంలో

ఉందని చెప్పారు. ఉద్యానవన పంటలను మరింత ప్రోత్సహించేందుకు బిందు సేద్యానికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్నామని తెలిపారు.

----------------------

"వసంత పంచమి "పర్వదినాన్ని  ప్రజలు ఈరోజు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. చదువుల తల్లి సరస్వతీ దేవి మాఘశుద్ధ పంచమి రోజున జన్మించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. వసంత పంచమిని శ్రీ పంచమి, మదన పంచమి అని కూడా పిలుస్తారు. చిన్నారులకు  చదువు ప్రారంభించడానికి ఈ రోజు  శుభప్రదమైనదిగా పరిగణిస్తారు. వసంత పంచమి సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ..., తెలంగాణా రాష్ట్రాలలోని దేవాలయాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ లోని విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసాలకు ఏర్పాట్లు చేశారు. అలాగే తెలంగాణా రాష్ట్రం బాసరశ్రీ జ్ఞాన సరస్వతీ దేవి ఆలయంలో అక్షరాభ్యాసాల కోసం ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేశారు..

----------------------

స్వాతంత్ర్యోద్యమ కాలంలో చలో ఢిల్లీ, జైహింద్ నినాదాలతో యువతను దేశభక్తి పట్ల ప్రేరేపించిన నేతాజీ సుభాష్ చంద్ర బోస్  జయంతిని పరాక్రమ్ దివస్ గా ఈరోజు జరుపుకుంటున్నాం. ఒడిషాలోని కటక్ లో 1897 జనవరి 23 తేదీన జన్మించిన ఆయన... ఇంగ్లాండ్ లో ఉన్నత విద్యను  అభ్యసించి ఇండియన్ సివిల్ సర్వీస్ కు ఎంపికైనప్పటికీ దేశంకోసం దానిని త్యజించారు. స్వదేశానికి తిరిగి వచ్చిన ఆయన మహాత్మా గాంధీ నాయకత్వంలో స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు. నేతాజి సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ ని ఉద్దేశించి.. దేశ స్వాతంత్రం కోసం తన  తపనను వ్యక్తం చేసిన సందర్భాన్ని ఒకసారి గుర్తు చేసుకుందాం......

వాయిస్ 30 సెకన్స్

----------------------

తెలంగాణకు  అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కేటాయిస్తూ రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది. చర్లపల్లి జంక్షన్ నుంచి తిరువనంతపురం మధ్య సూపర్ ఫాస్ట్ రైలును కేటాయించింది. కేరళలోని తిరువనంతపురం నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రైలును ఈ రోజు ప్రారంభించనున్నారు. అమృత్ భారత్  రైలు తెలంగాణలో నల్గొండ, మిర్యాలగూడ.. ఆంధ్రప్రదేశ్‌లోని సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగనుంది.ఈ రైలు తిరువనంతపురంలో ఉదయం 10 గంటల 45 నిముషాలకు బయలుదేరి .. చర్లపల్లికి మరుసటి రోజు సాయంత్రం 4 గంటల 30 నిముషాలకు గంటలకు చేరుకుంటుంది. తెలంగాణకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను  కేటాయించడం పట్ల.. ప్రధానమంత్రి కి  కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

-----------------------

ఉత్తరాది నుంచి చలిగాలులు మధ్యభారతం మీదుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరకూ విస్తరించాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఎండల  తీవ్రత స్వల్పంగా పెరిగినా రాత్రి మాత్రం చలి వాతావరణం కొనసాగుతోందని, ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత మరింత అధికంగా ఉందని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేటలో 5.7 డిగ్రీల సెల్సియస్  కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదవ్వగా, తెలంగాణలోని సంగారెడ్డిలో 5.7 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.

-----------------------

ఆంధ్రప్రదేశ్ లో 2,వేల 5వందల 26 కోట్ల రూపాయలతో రహదారులు అభివృద్ధి పనులు చేపట్టామని రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధికారులకు తెలిపారు. రాష్ట్రంలో రహదారి పనుల పురోగతిపై అమరావతి నుంచి దృశ్య మాధ్యమం విధానంలో మంత్రి నిన్న సమీక్షా సమావేశం నిర్వహించారు.

-----------------------